క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న కమిటీ ప్రతినిధులు

నర్సాపూర్: సమాచార హక్కు చట్టం వచ్చి గురువారం నాటికి 19 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా చట్టం జిల్లా కమిటీ అధ్యక్షుడు నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఏదైనా సమాచారం పొందవచ్చని తెలిపారు. త్వరలో పూర్తిస్థాయిలో జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలోని డంగోరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, జ్యూస్ అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు కృష్ణ, ఇతర ప్రతినిధులు శ్రీకాంత్, శ్రీకాంత్‌చారి, తలారి వినోద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టల పంపిణీ



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

రామాయంపేట(మెదక్): మండలంలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో గురువారం పత్తి రైతులకు వ్యవసాయ అధికారులు లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. ఎన్‌పీఎస్ఎస్ యాప్ వినియోగం విషయమై సస్యరక్షణ కేంద్రం సహాయ సస్యరక్షణ అధికారి నీలారాణి రైతులకు అవగాహన కల్పించారు. క్రిమి సంహారక మందుల వినియోగం విషయమై వివరించారు.

'ఇల్లు మంజూరు చేయండి'



ఇల్లు కోల్పోయిన బాధితులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో 765 డీజీ రోడ్డు పనుల్లో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు గ్రామానికి చెందిన తిరునహరి లత, యాదమ్మల ఇల్లు పూర్తిగా పోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో ఇల్లు పూర్తిగా కూలి పోయింది. ఉండడానికి ఇల్లులేక ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. అధికారులు స్పందించి మాకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు. కార్యక్రమంలో బాధితులు తిరునహరి శ్రీధర్, ప్రశాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో పోలీస్ చెక్ పోస్ట్



నిజాంపేటలో పోలీసులు చెక్ పోస్ట్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గురువారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాల్లో రూ.50 వేల పైన డబ్బులు తీసుకపోతే ఆ డబ్బులను ఎలక్షన్ డబ్బులుగా భావిస్తామన్నారు. కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వార్డు అధికారులు టి రాజు, సంతోష, రవీందర్, దుర్గాపతి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సోహెల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



చంద్రమౌళిని సన్మానిస్తున్న అధికారి

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటకు చెందిన విశ్రాంత హెచ్ఎం చంద్రమౌళిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సన్మానించినట్లు సంఘం మండలాధ్యక్షుడు నాగరాజు తెలిపారు. జిల్లా మహిళా శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి బ్రహ్మాజీ సన్మానించినట్లు చెప్పారు. కార్యక్రమంలో చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రాజేశ్వర్, మహిపాల్‌రెడ్డి, కరణం నర్సింలు, సత్యనారాయణ, మాణిక్యం, యాదగిరి తదితరులు ఉన్నారు.

బతుకమ్మ సంబురం

జిల్లా వ్యాప్తంగా గురువారం ఆయా పాఠశాలల్లో, గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆడారు. దసరా సెలవుల సందర్భంగా పాఠశాలలకు శుక్రవారం నుంచి సెలవులు ప్రకటించడంతో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగు రంగుల పూలను తీసుకొచ్చి బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బతుకమ్మ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.



నిజాంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కౌడిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చేగుంట(తూప్రాన్): వల్లాభాపూర్ ప్రాథమిక పాఠశాలలో..



పాపన్నపేటలో..



రంగంపేట ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



బొజ్జాల్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



శివ్వంపేట(నర్సాపూర్): కొంతాన్‌పల్లి పాఠశాలలో ..



పెద్దశంకరంపేట(మెదక్): మోడల్‌స్కూల్‌లో..



చల్మెడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ..



అల్లాదుర్గం బాలికల జెడ్పీ పాఠశాలలో..



చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): సోమక్కపేట్ ఉన్నత పాఠశాలలో..

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్



వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ రాజశేఖర్

హవేళిఘనాపూర్(మెదక్): ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామాల్లో మద్యం, డబ్బులను తరలించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు. గురువారం మెదక్ – కామారెడ్డి జిల్లా సరిహద్దులో పోచమ్మరాళ్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డబ్బులు తీసుకెళ్తే వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో తీసుకెళ్లాలన్నారు. లేనిపక్షంలో అధికారులు తనిఖీల్లో పట్టుబడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సీఐ వెంట హవేళిఘనాపూర్ ఎస్ఐ ఆనంద్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

చేగుంట(తూప్రాన్): అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్న మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరీశ్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని హోటల్ నిర్వాహకుడు రాజయ్య అక్రమంగా నిలువ ఉంచిన మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతున్నాడనే సమాచారంతో సోదాలు చేసినట్లు తెలిపారు. హోటల్‌లో నిలువ ఉంచిన రూ.70 వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



చేగుంట(తూప్రాన్): స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం చూపుతున్న పోలీసులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): బెల్ట్ దుకాణంలో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నామని ఎస్ఐ షేక్‌మహబూబ్ అన్నారు. మండలంలోని గౌతాపూర్ గ్రామంలో గురువారం బెల్ట్ దుకాణంపై దాడి చేసిన పోలీసులు అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నవాజ్‌గౌడ్ టీ కొట్టు నడుపుతూ.. అక్రమంగా బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో అతని దుకాణంపై దాడి చేసి రూ. 23 వేల విలువ చేసే మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశామన్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): గ్రామాల్లో అనుమతులు లేకుండా అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రామాయంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ హెచ్చరించారు. వెల్దుర్తి మండలంలోని శంశిరెడ్డిపల్లి, వర్దవానిచెరువు తండా, మహ్మద్‌నగర్ తండాలతో పాటు పలు పౌల్ట్రీ ఫారాలు, ఫామ్‌హౌజ్‌ల్లో గురువారం తనిఖీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి గొడవలు, ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరైన మద్యం విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీల్లో మెదక్ డీటీఎఫ్ సీఐ నరేందర్, రామాయంపేట ఎస్ఐ విజయసిద్దార్థ్, హెడ్ కానిస్టేబుల్స్ దుర్గారెడ్డి, ఎల్లయ్య సిబ్బంది ఉన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): పట్టుబడిన మద్యంతో ఎస్ఐ షేక్ మహబూబ్



వెల్దుర్తి(తూప్రాన్): శంశిరెడ్డిపల్లిలో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

భారీ మెజార్టీకి కృషి చేయండి

తూప్రాన్: సీఎం కేసీఆర్ భారీ మెజార్టీతో గెలవడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం తూప్రాన్ శివారులో బీఆర్ఎస్ పార్టీ మండల బూత్ స్థాయి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. బీఆర్ఎస్ గెలుపునకు అందరూ పాటు పడాలన్నారు.



తూప్రాన్‌లో బూత్ స్థాయి సమావేశంలో ప్రజాప్రతినిధులు

అలా అయితే చర్చకు సిద్ధమా?

నిజాంపేట(మెదక్): డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరగకపోతే చర్చకు సిద్ధమా? అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బీఆర్ఎస్ నాయకులకు శ్రీనివాస్ సవాలు విసిరారు. మండల కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు రోజుల క్రితం నందిగామలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయన్నారు. ఆదివారం సెలవు దినం చూసి ఇళ్లు పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అవకతవకలు జరగకపోతే చర్చకు రావాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేశ్, నాయకులు ఆకుల రమేశ్, కిషన్ నాయక్, ప్రశాంత్ గౌడ్, కుమార్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు

జెడ్పీటీసీ విజయ్‌కుమార్

మెదక్ కలెక్టరేట్: డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని నందిగామ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ గురువారం మెదక్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల జాబితాను తహసీల్దార్‌కు ఓ జెడ్పీటీసీ సభ్యుడిగా అడిగితే నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. మండలంలో ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా పోయిందని వాపోయారు. ప్రజలతో ఎన్నుకోబడ్డ జెడ్పీటీసీగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డబుల్ బెడ్రూం ఇళ్లు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన తహసీల్దార్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామసభలో చర్చించకుండా హడావిడిగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఏది అడిగిన అధికారులు ఎమ్మెల్యే పేరే చెప్పడం దారుణం అన్నారు. అర్హులకు ఇళ్లు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, పట్టణ బీజేపీ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేపీ నాయకులు మహిపాల్‌రెడ్డి, రాహుల్, శశాంక్, శ్రీకాంత్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందిస్తున్న జెడ్పీటీసీ విజయ్‌కుమార్


చెరువు బుంగ పూడ్చివేత



బుంగను మట్టి పోసి పూడ్చిన రైతులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ పెద్ద చెరువు తూము పక్కన ఏర్పడ్డ బుంగను గురువారం రైతులు ప్రజాప్రతినిధులు కలిసి మట్టి పోసి పూడ్చివేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండుకుండలా మారి 30 ఏళ్ల తర్వాత అలుగు పారడంతో చెరువు పెద్ద తూము వద్ద బుంగ పడి 20 రోజులుగా నీరు వృథాగా పోతోంది. ఆయకట్టు రైతులు, ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చెరువు నిండుగా ఉండడంతో కొంత సమయం పడుతుందని వారు సమాధానం ఇచ్చారు. దీంతో అడ్డుకట్టు వేయాలని రైతులు, సర్పంచ్ మానస బుంగను ట్రాక్టర్ సాయంతో పూడ్చారు.

అధ్వానంగా దారులు



మందాపూర్ రోడ్డు



మందాపూర్ గ్రామ బీటీరోడ్డు పరిస్థితి

అల్లాదుర్గం(మెదక్): అధ్వానంగా మారిన రహదారులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఐదారేళ్లుగా రోడ్డు పాడైపోవడంతో వాహనదారులు ఈ రోడ్లపై నడవలేని దుస్థితి నెలకొంది. ఇదీ మండల పరిధిలోని మందాపూర్ గ్రామ రోడ్డు పరిస్థితి. చిల్వెర గ్రామం నుంచి మందాపూర్ గ్రామానికి వెళ్లడానికి బీటీరోడ్డు పూర్తిగా పాడైపోయింది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వారు పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు.

రేపు గ్రహణం లేదు

శివ్వంపేట(నర్సాపూర్): ఈ నెల 14న అమావాస్య సందర్భంగా ఎలాంటి సూర్య గ్రహణం లేదని వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. శనివారం సూర్యగ్రహణం ఉందని పలువురు భావిస్తున్నారని మన దేశంలో గ్రహణం లేదని అందువల్ల ఎలాంటి నియమాలు పాటించాల్సిన అవసరం లేదని చెప్పారు. శాస్త్రం ప్రకారం సద్దుల బతుకమ్మ పండగ ఈ నెల 21 శనివారం రోజున జరుపుకోవాలని, దసరా 23న సోమవారం జరుపుకోవాలన్నారు.

నగదు పట్టివేత

హవేళిఘనాపూర్(మెదక్): మండల పరిధిలోని మంభోజిపల్లి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి వాహనంలో నుంచి రూ.1.19లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ రూరల్ ఎస్ఐ అమర్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఒక వ్యక్తి రూ.49వేలను మాత్రమే తీసుకెళ్లాలని, అంతకు మించి తీసుకెళ్తే అందుకు సంబంధించిన ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్లు సిద్ధం

రామాయంపేట(మెదక్): ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దివ్యాంగులు ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకోవడానికి మున్సిపాలిటీ కార్యాలయంలో వీల్ చైర్లు సిద్ధం చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. గత ఎన్నికల ముందు ఆయా బూత్‌లకు మంజూరైన వీల్‌చైర్లకు పూర్తిస్థాయిలో మరమ్మతు చేయించి వినియోగిస్తామని కమిషనర్ ఉమాదేవి చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.



సిద్ధంగా ఉన్న వీల్‌చైర్లు

బీజేపీ బలోపేతానికి కృషి

కొండపాక(గజ్వేల్): బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురువారెడ్డి, అనూష్, నాగేందర్‌రెడ్డి, లింగం, కృష్ణ, స్వామి, భిక్షపతి, కరుణాకర్, రాంరెడ్డి, కుమారస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బరోడా బ్యాంకు జీఎం ప్రత్యేక పూజలు

వర్గల్(గజ్వేల్): ప్రసిద్ధమైన వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రాన్ని గురువారం బరోడా బ్యాంక్ జనరల్ మేనేజర్ రితీష్‌కుమార్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు మహదాశీర్వచనం చేశారు. శేషవస్త్రంతో సన్మానించారు. ఆయన వెంట రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ మౌనిక ఉన్నారు.